TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 167 ఆదివారం 09-02-2025 పేజీలు :06 వెల : 05/-

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

- ◆ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయం తో పని చేయాలి
- ◆ 10 యేండ్లు పాలించిన కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు
- ◆ రైతును రాజు చేయాలన్న లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసింది
- ◆ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క

**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 08 :** ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ గారి అధ్యక్షతన నిర్వహించిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారుముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అనిరాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు.





కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అబద్ధాలు, మోసం, అవినీతి పాలనకు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మంగళం పాడాయి

## - కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 8 :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా శనివారం శ్లాఘించారు. దేశ రాజధానిలో ఎన్నికల ఫలితాలు అభివృద్ధికి ఆరంభాన్ని ఇస్తాయి అన్నారు. అబద్ధాలు, మోసం, అవినీతి పాలనకు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మంగళం పాడాయని అన్నారు. ఇదిలావుండగా 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో మళ్లీ బిజెపి అధికారంలోకి రావడంతో కాషాయ పార్టీ క్యాంప్‌లో ఆనందం వెల్లివిరిసింది. బిజెపి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ పాలనను కొనియాడారు. భారత అభివృద్ధికి ఢిల్లీ అభివృద్ధి చాలా అవసరమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు.ఢిల్లీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అభివృద్ధిని కొత్త గరిష్ఠ స్థాయిలకు తీసుకెళ్లగలదని ఆయన తన 'ఎక్స్'పోస్ట్‌లో పేర్కొన్నారు. చేసిన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చడానికి, ప్రపంచంలో అగ్ర రాజధానిగా ఢిల్లీని నిలబెట్టడానికి బిజెపి కృతనిశ్చయంతో ఉన్నదని ఆయన అన్నారు. ఆమ్ ఆద్మీ తప్పుడు వాగ్దానాలకు, యమునా నది కాలుష్యానికి, మురికి త్రాగు నీరు, రోడ్లు గుంటలుపడిపోవడానికి, ప్రతి వీధిలో మద్యం షాపులు తెరుచుకోవడానికి ఢిల్లీ ఓటర్లు గుణపాఠం చెప్పారని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. కాగా బిజెపి ఘనవిజయం ప్రజల విజయం అని బిజెపి అధ్యక్షుడు జెపి.నడ్డా అభిప్రాయపడ్డారు. అవినీతి విషయంలో 'ఆపద' ప్రభుత్వం అన్ని హద్దులను చెరిపేసిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ విజన్ నమ్మిన ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారని నడ్డా అన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తో డిప్యూటీ సీఎం భట్టి భేటీ

## - రాష్ట్రానికి ఆర్థిక సాయం చేయాలంటూ వినతి


శనివారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె నివాసగృహం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి రాష్ట్రానికి కేంద్రము నుంచి వివిధ అంశాల్లో రావలసిన ఆర్థిక వనరులకు సంబంధించి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ అంశాలకు సంబంధించి రాసిన లేఖలను సైతం ఆమెకు అందజేశారు. 1. వివిధ కార్పొరేషన్లు/%ూాౌ%ల ఋణ పునర్వ్యవస్థీకరణ ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. 2. తెలంగాణ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 తిరిగి చెల్లింపును వేగవంతం చేయాలని కోరారు. 3 . ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద, విభాగం 94(2) ప్రకారం, తెలంగాణకు రావలసిన వెనుకబాటుగా ఉన్న జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరారు. 4. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రంగా ప్రయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. 5. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 6. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశం పైన చర్చించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద నిధుల బదిలీ కోరుతూ విజ్ఞప్తి చేశారు. 8. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.





# ప్రజల శక్తే సర్వోన్నతం

## ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 8 :** ప్రజల శక్తే సర్వోన్నతం అని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఉద్ఘాటించారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బిజెపి భారీ విజయంపై ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో ఆ విధంగా స్పందించారు. నగర సర్వతోముఖ అభివృద్ధి కోసం తమ పార్టీ ఏమాత్రం వెనుకాడదని, నగర వాసుల జీవితాలను మెరుగుపరుస్తుందని మోడీ స్పష్టం చేశారు. అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని ప్రధాని పేర్కొన్నారు. బిజెపికి చరిత్రాత్మక విజయం దక్కించినందుకు ఢిల్లీ వోటర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. 'బిజెపికి ఇంతటి అఖండ విజయం చేకూర్చినందుకు నా సోదర సోదరీమణులు అందరికీ అభినందనలు' అని మోడీ తెలిపారు. 'ఢిల్లీ సర్వతోముఖాభివృద్ధికి, నగర ప్రజల జీవితాల మెరుగుదలకు ఏమాత్రం వెనుకాడబోమని గ్యారంటీ ఇస్తున్నాం.అభివృద్ధి భారతం నిర్మాణంలో ఢిల్లీ ముఖ్య పాత్ర పోషించేలా కూడా మేము చూస్తాం' అని మోడీ తెలిపారు. అటువంటి అఖండ విజయం కోసం రేయింబవళ్లు శ్రమించిన బిజెపి కార్యకర్తలను చూసి తాను గర్విస్తున్నానని మోడీ తెలియజేశారు. 'మరింత శక్తితో ఢిల్లీ ప్రజలకు సేవ చేయడానికి మేము ఇక అంకితం అవుతాం' అని ఆయన ప్రకటించారు. ప్రధాని 'ఢిల్లీ గుండెలో ఉన్నారు' అని, వోటర్లు కేజ్రీవాల్ 'అద్దాల మేడ'ను ధ్వంసం చేశారని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. 'వాగ్దానాలు నెరవేర్చనివారికి ఢిల్లీ గుణపాఠం నేర్పింది ఒ తప్పుడు వాగ్దానాలు చేసే వారికి ఇది ఒక ఉదాహరణ కాగలదు' అని అమిత్ షా అన్నారు. బిజెపి 27 ఏళ్ల తరువాత ఢిల్లీలో తిరిగి అధికార పీఠాన్ని అధిష్ఠిస్తోంది. 70 మంది సభ్యుల శాసనసభలో బిజెపి దాదాపు మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించింది.

# అమెరికా ఆంక్షలను ఖండించిన ఐసిసి

## బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన ఆంక్షలకు వ్యతిరేకంగా నిలబడాల్సిందిగా అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసిసి) తన సభ్య దేశాలకు పిలుపిచ్చింది. తమ స్వతంత్ర, నిష్పాక్షిక జ్యుడీషియల్ కార్యకలాపాలకు హాని కలిగించాలనుదే ఈ చర్యల ఉద్దేశ్యమని విమర్శించింది. ఐసిసిపై ఆంక్షలు విధిస్తూ అమెరికా తీసుకును చర్యను శుక్రవారం ఖండించింది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకుఐసిసి ఒక ప్రకటన విడుదల చేసింది. న్యాయం కసం, ప్రాథమిక మానవ హక్కుల పరిరక్షణ కోసం సమైక్యంగా నిలబడాల్సిందిగా 125 సభ్య దేశాలకు, పౌర సమాజ సంస్థలకు, అన్ని దేశాలకు పిలుపిచ్చింది. మానవ హక్కుల గ్రూపులు అమెరికా నిర్ణయాన్ని ఖండించాయి. సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్న వారికి ఈ ఆంక్షలను ఒక బహుమతిగా అందించారంటూ విమర్శించాయి. అమెరికా, దాని మిత్రపక్షం ఇజ్రాయిల్‌ను లక్ష్యంగా చేసుకుని నిరాధారమైన దర్యాప్తులు చేపడుతున్నారంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గురువారం




ఆంక్షలు విధించారు. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుకు అరెస్టు వారంటు జారీ చేయడం ద్వారా ఐసిసి తన అధికారాలను దుర్వినియోగం చేస్తోందనిట్రంప్ విమర్శించారు. చట్టవిరుద్ధమైన, నిరాధారమైన చర్యలకుపాల్పడుతోందంటూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఐసిసి అధికారుల, ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల ఆస్తునలు స్తంభింప చేస్తూ, వారి ప్రయాణాలపై నిషేధం విధించారు.

# అలస్కాలో గల్లంతైన విమానం

**వాషింగ్టన్ :** అమెరికాలోని అలస్కాలో పది మందితో వెళుతున్న ఓ విమానం గల్లంతైంది. ఈ విమానం కోసం గాలిస్తున్నట్లు అలస్కా పబ్లిక్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉనల్కలేట్ నుండి నోమ్‌కి వెళుతున్న బేరింగ్ ఎయిర్ కారవాన్ మోడల్ విమానం గురువారం సాయంత్రం అదృశ్యమైందని అన్నారు. ఈ విమానంలో తొమ్మిది మంది ప్రయాణికులతో పాటు ఓ పైలెట్ ఉన్నారు. నార్టోన్ సౌండ్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. నోమ్ మరియు వైట్ మౌంటైన్‌లలో విమానం కోసం గాలిస్తున్నామని నోమ్ వాలంటీర్ ఫైర్ డిపార్ట్‌మెంట్ సోషల్ మీడియాలో తెలిపారు. అననుకూల వాతావరణం, 0 విజిబిలిటీ (దృశ్యమాన్యత) కారణంగా గాలింపుచర్యలకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు. వాతావరణం ప్రమాదకరంగా



ఉన్నందున ప్రజలు ఆ ప్రాంతానికి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. కోస్ట్‌గార్డ్, నేషనల్ గార్డ్, ట్రూపర్స్ సంయుక్తంగా గాలింపు చేపడుతున్నట్లు అగ్నిమాపక శాఖ తెలిపింది.

# పనామా కాలువలో ప్రయాణం ఉచితం

**వాషింగ్టన్ :** అధ్యక్షుడు ట్రంప్ తీసుకువచ్చిన ఒత్తిడి నేపథ్యంలో పనామా కాలువ గుండా అమెరికా నౌకలు ఇక చార్జీలు లేకుండా ప్రయాణించవచ్చని ప్రభుత్వం బుధవారం తెలిపింది. ఇకపై ఎలాంటి ఛార్జీలు లేకుండా అమెరికా ఓడలు కాలవ గుండా ప్రయాణించవచ్చని, తద్వారా ఏడాదిలో లక్షలాది డాలర్లు ఆదా చేయవచ్చని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఆదివారం తాను జరిపిన చర్చల సందర్భంగా పనామా రాయితీలు ఇవ్వడానికి అంగీకరించిందని విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెప్పారు. అయితే ఈ ప్రకటనను పనామా కాలవ అధికార యంత్రాంగం తిరస్కరించింది. ఎలాంటి ఒప్పందం కుదరలేదని స్పష్టం చేసింది. అట్లాంటిక్, పసిఫిక్ మహా సముద్రాలను కలిపే ఈ కీలమైన కాలువను నిర్వహించే పనామా కెనాల్ అథారిటీ ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. కాలువ గుండా వెళ్ళే ఓడలకు టోల్స్, ఇతర ఫీజులు వసూలు చేసే అధికారం ఈ యంత్రాంగానికి వుంది. ట్రంప్ సర్కార్‌కు ఫీజుల విషయంలో తామెలాంటి సద్దుబాట్లు చేయలేదని స్పష్టం చేసింది. అమెరికా అధికారులతో చర్చలు జరపడానికి సిద్ధంగా వున్నామని



తెలిపింది. కీలకమైన ఈ జల మార్గాన్ని పరిరక్షించే స్థానంలో వున్న అమెరికా నుండి ఇలా ఫీజులు వసూలు చేయడం సరైన చర్య కాదని పనామా అథారిటీకి స్పష్టం చేసినట్లు రూబియో తెలిపారు. శుక్రవారం కాలవపై కొత్తగా చర్చలు జరపడానికి ఇరు పక్షాలు సిద్ధంగా వున్నాయి. గత నవంబరులో అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుండి బల ప్రయోగంతోనైనా కాలువను స్వాధీనం చేసుకునే అవకాశం వుందని ట్రంప్ చెబుతూ వస్తున్నారు. ఈ కాలువ గుండా 40శాతం అమెరికన్ కంటెయినర్లు ప్రయాణిస్తాయి.

# 13న ట్రంప్‌తో మోడీ భేటీ


న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్, అమెరికాల్లో పర్యటించనున్నారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు రెండు దేశాల్లో ఆయ న షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రధానమంత్రి పర్యటన వివరాలను శుక్రవారంనాడు వెల్లడించింది. ఫ్రాన్స్ పర్యటనలో ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్‌తో భేటీ కానున్నారు. మేక్రాన్‌తో కలిసి కృత్రిమ మేథపై యాక్షన్ సమ్మిట్‌లో పాల్గొంటారని కేంద్ర విదేశాం గ శాఖ కార్యదర్శి మిస్త్రీ తెలిపారు. ఆ సమ్మిట్‌కు మేక్రాన్‌తో కలిసి మోడీ అధ్యక్షత వహించనున్నారని వివరించారు. అంతర్జాతయ థర్మో న్యూక్లియ ర్ రియాక్టర్‌ను మోడీ సందర్శించనున్నారని, థర్మో న్యూక్లియర్‌తో భారత్ ఇప్పటికే భాగస్వామిగా ఉందని ఆయన గుర్తు చేశారు. ఇక మే 13న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు దేశాధినేతలు చర్చించనున్నారు. వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో ఇరువురి భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. అదే విధంగా భారత్‌కు అక్రమ



వలసదారుల తరలింపు విధానం కూడా చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అమెరికా నుంచి బహిష్కరణ జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నట్లు విదేశాంగ కార్యదర్శి మిస్త్రీ వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం అధికారికంగా తెలియజేసినట్లు పేర్కొన్నారు. సంకెళ్లు వేసి వలసదారులను తరలిస్తున్న తీరుపై అమెరికాకు తమ నిరసన తెలియజేసినట్లు మిస్త్రీ వివరించారు. అక్రమంగా అమెరికా వెళ్లిన వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి చర్యలు చేపడ్తున్నామన్నారు.

# రతన్‌టాటా వీలునామాలో రహస్య వ్యక్తి

దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటా అంటే లక్షల కోట్ల సామ్రాజ్యానికి అధిపతిగానే కాదు, ఒక మహోన్నత మానవతామూర్తిగా, సమాజసేవకుడిగా పేరు సంపాదించుకున్నారు. అయితే ఆయన వేలకోట్ల ఆస్తిని తన వద్ద పనిచేస్తున్న వారికి, పెంపుడు శునకాలకు ఇస్తూ వీలునామా రాసిన విషయం తెలిసిందే. తాజాగా బయటకు వచ్చిన మరో వీలునామా చూసి ఆయన సన్నిహితులు ఆశ్చర్యపోయారు. అందులో ఓ రహస్య వ్యక్తికి తన ఆస్తిలో రూ. 500 కోట్లు ఇవ్వాలని రతన్‌టాటా పేర్కొన్నట్టు తెలుస్తోంది. ఆ రహస్య వ్యక్తి జంషెడ్‌పూర్‌కు చెంది ట్రావెల్స్ వ్యాపారవేత్త మోహిని మోహన్ దత్తా అని మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. మోహన్ దత్తా ఆరు దశాబ్దాలకు పైగా రతన్‌టాటా దగ్గర నమ్మకంగా పనిచేశారు. తాజ్‌గ్రూప్ ఆఫ్ హొటల్స్‌లో భాగమైన తాజ్ సర్వీసెస్‌తో 2013 నుంచి మోహన్‌దత్తాకు చెందిన "స్టాలియన్ ట్రావెల్ ఏజెన్సీ" కలిసి పనిచేస్తోంది. దత్తా కుమార్తె కూడా టాటా గ్రూపులో పనిచేసింది. 2015 వరకు తాజ్‌హొటల్‌లో తరువాత టాటా ట్రస్ట్‌ల్లో 2024 వరకు పనిచేసింది. టాటా



గ్రూప్‌నకు చెందిన అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మోహన్‌దత్తా టాటా కుటుంబానికి చాలా సన్నిహితంగా ఉండేవారు. రతన్‌టాటా మరణించినప్పుడు దత్తా ఆయనతో ఉన్న అనుబంధం గురించి మాట్లాడుతూ రతన్‌టాటా 24 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచీ తనకు తెలుసని అన్నారు. తాను జీవితంలో ఎదగడానికి ఆయన ఎంతో సాయం చేశారని గుర్తు చేసుకున్నారు. డిసెంబర్ 2024లో ముంబై లోని ఎన్‌సిపిఏ లో నిర్వహించిన రతన్‌టాటా జన్మదిన వేడుకలకు దత్తాను ఆహ్వానించినట్టు సమాచారం.

# వందే భారత్ రైలు ప్రయాణికులు

## ఇకపై ఆన్‌బోర్డ్‌లో ఆహారం పొందొచ్చు


**న్యూఢిల్లీ:** టికెట్ బుకింగ్ సందర్భంలో ఫుడ్ ఆప్షన్ ఎంచుకోని ప్రయాణికులు ఇకపై ఆన్‌బోర్డ్‌లో కూడా ఆహారపానీయాలు కొనుక్కోవచ్చని రైల్వే బోర్డు శుక్రవారం తెలిపింది. వందేభారత్ ప్రయాణికులలో బుకింగ్ సమయంలో కేటరింగ్ సదుపాయాన్ని ఎంచుకున్నవారు, ఎంచుకోని వారు ఉభయులు రైలులో వాటిని పొందవచ్చు. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సిటిసి) త్వరలో ఫుడ్ ఐటెమ్స్ సర్వీస్‌ను పునరుద్ధరించబోతోంది. ఈ మేరకు ఐఆర్‌సిటిసి శుక్రవారం ఓ సర్క్యులర్‌ను జారీచేసింది. రెడీ టు ఈట్(ఆర్‌టిఈ) ఆప్షన్‌తో పాటు వండిన ఆహారంను(ఒకవేళ ఉంటే) ప్రయాణీకులు పొందొచ్చు. ఇది కరెంట్ బుకింగ్ ప్రయాణికులతో పాటు, నాన్‌ఆప్టీ ప్రయాణీకులకు కూడా వర్తిస్తుంది. చాలా మంది ప్రయాణికులు తాము డబ్బు చెల్లిస్తామన్నా.. టికెట్ బుక్ చేసుకునేప్పుడు ముందుగా బుక్ చేసుకోనందున ఆహారం ఇవ్వడం లేదని ఫిర్యాదు చేస్తున్నారని రైల్వే అధికారులు చెబుతున్నారు. 'చాలా మంది ప్రయాణికులు టికెట్ బుకింగ్ చేసుకునేప్పుడు ప్రీపెయిడ్ ఫుడ్ ఆప్షన్‌ను ఎంచుకోరు. కానీ ప్రయాణం చేస్తున్నప్పుడు వారికి ఏదైనా తినాలి, త్రాగాలి అనిపిస్తుంది. ముందుగా బుక్ చేసుకోనందుకు వారికి లేదనడం




సరికాదు. ముందుగా బుక్ చేసుకోనందున ఐఆర్‌సిటిసి సిబ్బంది ప్రయాణికులు కోరుకున్నా ఇవ్వడం లేదు. వారు డబ్బు చెల్లిస్తామన్నా వినడంలేదు. ఇప్పుడు పాలిసీ మారింది. నాన్‌ఆప్టీలకు కూడా నాణ్యమైన ఆహారపానీయాలు రైలులో అందించాలని నిర్ణయం తీసుకున్నాం' అని ఓ రైల్వే అధికారి తెలిపారు. అయితే రాత్రి తొమ్మిది తర్వాత అమ్మకాలు లేదా డిన్నర్ సర్వీస్ ఆర్డర్ తీసుకోవడం ఉండదన్నది ఇక్కడ గమనార్హం.

# భారతీయ విస్కీ 'ఇంద్రీ'కి స్విస్ మంత్రి ప్రశంసలు

**న్యూఢిల్లీ:** యూరొపియన్ మార్కెట్‌లో భారతీయ విస్కీ 'ఇంద్రీ'కి మంచి డిమాండ్ ఉందని ఓ స్విస్ మంత్రి అనడం తనని ఆశ్చర్యానికి గురిచేసిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయెల్ శుక్రవారం రాజ్యసభ సమావేశంలో తెలిపారు. జూరిచ్‌లో నేను స్విస్ మంత్రితో భేటీ అయినప్పుడు ఆయన నాతో 'ప్రపంచంలో ప్రసిద్ధం అయిన భారతీయ విస్కీ 'ఇంద్రీ' యూరోప్ షెల్ఫ్‌లోకి రావడంలేదు' అని అన్నారని పియూష్ గోయెల్ వివరించారు. రాజ్యసభ ప్రశ్నోత్తర సమయంలో యూరొపియన్ యూనియన్ వాణిజ్య అవరోధాలపై ప్రసంగిస్తూ ఈ విషయం తెలిపారు. 'నేను విస్కీ త్రాగే వాడిని



కాను. కానీ స్విస్ మంత్రి భారత విస్కీ లభించడంలేదని అనడం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. పైగా భారతీయ విస్కీ 'ఇంద్రీ' ప్రీమియం ధరలో లభిస్తోందని ఆయన సభకు వివరించారు. వివరాల్లోకి వెళితే%౫%సింగిల్ మాల్ట్ విస్కీ 'ఇంద్రీ' హర్యానాలోని ఇంద్రీ అనే చిన్న గ్రామంలో తయారవుతోంది. దానిని స్విస్ మంత్రి చాలా మెచ్చుకున్నారు. 'ప్రపంచంలోని ఇతర దేశాల విస్కీల కన్నా చాలా రుచికరంగా ఇది ఉంటుంది' ఆయన తనకు తెలిపారని పియూష్ గోయెల్ వివరించారు.

# మహాకుంభమేళా ఇస్కాన్ క్యాంప్‌లో చెలరేగిన మంటలు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహాకుంభ్ నగర్‌లో ఇస్కాన్ క్యాంప్ వద్ద మంటలు చెలరేగి సమీపంలోని డజన్ల కొద్దీ క్యాంపులకు విస్తరించింది. అవన్నీ తగులబడ్డాయని అధికారులు తెలిపారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదని తెలిపారు. ఉదయం 10.35 గంటలకు మంటలు చెలరేగాయని ప్రధాన అగ్నిమాపక అధికారి ప్రమోద్ శర్మ పిటిఐ వార్తా సంస్థకు తెలిపారు. ఆ తరువాత సమాచారం అందగానే అగ్నిమాపక శకటాలు ఘటనాస్థలికి చేరుకుని వెంటనే మంటలను ఆర్పేశాయి. మంటలు దాదాపు అరగంటపాటు కొనసాగాయి. మంటల కారణం ఏమిటన్నది, ఎంత నష్టం వాటిల్లిందన్నది ఇంకా తెలియాల్సి ఉంది. మహాకుంభ్‌మేళా డిఐజి వైభవ్ కృష్ణ అగ్నిమాపక దళం మంటలను పూర్తిగా ఆర్పేసాయని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని తెలిపారు. సెక్టార్ 19లో అధానీ ఫౌండేషన్‌తో కలిసి ఇస్కాన్ క్యాంప్‌ను నడుపుతోంది. మహాకుంభమేళాలో ఇలాంటి చిరు విపత్తులు జరగడం ఇది మూడోసారి. ఇంతకు ముందు జనవరి 19న 19వ సెక్టార్‌లో, జనవరి 25న సెక్టార్ 2లో కూడా విపత్తులు సంభవించాయి. మహాకుంభమేళా జనవరి 13న మొదలయింది. ఇది ఫిబ్రవరి 26న ముగియనున్నది.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# ప్యూర్ ఓ నేచురల్ స్టోర్ ను ప్రారంభించిన ఆరెకపూడి గాంధీ

**కూకట్పల్లి(మన వెలుగు) ఫిబ్రవరి 08:** వివేకానంద నగర్ డివిజన్లో నూతనంగా ప్యూర్ ఓ నేచురల్ 50 వ స్టోర్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు స్టోర్ ను తీర్చిదిద్దడం జరిగినది అని, స్వచ్ఛమైన, నాణ్యమైన,రుచికరమైన పండ్ల ,కూరగాయలను వినియోగదారులకు అందివ్వడం ప్యూర్ ఓ నేచురల్ ప్రత్యేకత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీనివాస్, సాంబయ్య, చంద్రమోహన్ సాగర్, ఆనంద్తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలని అదనపు

## కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశాలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 08:-** స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ శనివారం దిలావార్ పూర్ మండలంలోని న్యూ లోలం గ్రామాన్ని సందర్శించారు. వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభానికి ముందుగా నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సరీ సందర్శన సందర్భంగా, మొక్కల పెరుగుదల, వాటికి అందిస్తున్న నీరు, పోషకాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించి కీలక సూచనలు చేశారు.ఆయన మాట్లాడుతూ, వనమహోత్సవానికి అవసరమైన మొక్కలను ముందుగా సిద్ధం చేయడం చాలా ముఖ్యం అని, వాటికి సమయానికి తగినంత నీరు, పోషకాలు అందించాల్సిన బాధ్యత నర్సరీ అధికారులదేనని తెలిపారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ఆహారం నాణ్యంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. పిల్లలకు ఆకర్షణీయమైన ఆట వస్తువులు, గోడలపై పెయింటింగ్స్ గురించి ప్రశంసలు



తెలిపారు.తదుపరి, గ్రామంలో గల చెత్త సెరిగేషన్ కేంద్రాన్ని పరిశీలించి, వేరు చేసే విధానాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. చెత్తను సకాలంలో నిర్వహించడం వల్ల గ్రామ పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని, పారిశుధ్య ప్రమాణాలను పాటించాలని చెప్పారు.ఈ పర్యటనలో నిర్మల్ సిడిపిఓ నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మహేష్, అంగన్వాడీ టీచర్, గ్రామ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తవ్వకాల్లో బయటపడ్డ పురాతన నాణేలు

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 08:-** మండల కేంద్రమైన ముధోల్ లోని బోయిగల్లీలో స్థానికుడు తన పశువుల పాక తొలగించి నూతన ఇంటి నిర్మాణం కోసం పునాది పనులు చేపడుతుండగా ఔరంగజేబు కాలం నాటి 92 నాణేలు బయటపడ్డాయి. ముధోల్ కు చెందిన లూటే మారుతి తన పశువుల పాక తొలగించి నూతన ఇంటి నిర్మాణం కోసం పునాది పనులు కూలీలతో చేపడుతున్నారు. ఐతే పునాది తవ్వుతుండగా ఒక మట్టి కుండా గడ్డపారకు తగిలి అందులోంచి నాణేలు బయట పడ్డాయి. విషయం గ్రహించిన ఇంటి నిర్మాణం యజమాని లూటే మారుతి ఈ విషయం ముధోల్ ఎస్ఐ సంజీవ్ కు తెలిపారు. ఆయన తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ నారాయణ పటేల్ పురాతన నాణేలు బయట పడ్డ స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. సంబంధిత నాణేలను తహసీల్దార్ శ్రీకాంత్ కు అప్పజెప్పారు. పంచనామా నిర్వహించి నాణేలను స్వాధీనం చేసుకొని ఉపకోశాధి కార్యాలయంలో




డిపాజిట్ చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ విషయం గ్రామంలో తెలియడంతో ప్రజలు వాటిని చూడడానికి గుంపులుగా ఎగబడ్డారు. సుమారు 350 సంవత్సరం కాలం నాటివిగా భావిస్తున్నారు. ఇవి ఔరంగజేబు కాలం నాటివని పలువురు పేర్కొన్నారు.

# విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

**ముధోల్ మన వెలుగు ఫిబ్రవరి 08:** విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించాలని గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కడారి నరేష్ అన్నారు. భైంసా మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గ్రామ విద్యా ప్రాజెక్టులో భాగంగా వాలంటీర్ గా సేవలందిస్తున్న పద్మకు 10 నెలలకు సంబంధించి నలభై వేల రూపాయలు చెక్కును ఫౌండేషన్ చైర్మన్ నరేష్ కడారి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించాలని, సమాజ భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం అవుతాయని అందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని, యువత సన్మార్గంలో నడవాలని అన్నారు అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు



అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ నరేష్ ను పలువురు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, వెంకటేష్, ఉపాధ్యాయులు గణపతి, పండరి, జి.రాజేశ్వర్, రోహిత్, మహేష్, రమేష్, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ ఆలయంలో నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన


**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 08 :** బైంసా పట్టణంలో భాగ్యనగర్లోని శ్రీ అభయాంజనేయ ఆలయంలో నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం వేద మంత్రోచ్చారణల మధ్య హెూమం, ఆదివారం జలపుష్ప, ఫల ధాన్యాధి వాసాలు, సోమవారం గణపతి, దేవి, శ్రీ వల్లి, దేవసేన సహిత సుబ్రహ్మణ్య, మహాలింగ, నంది, అంజనేయ విగ్రహాల ప్రతిష్టాపన శాస్త్రోక్తంగా జరిగింది. అలాగే, శిఖరం మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ కమిటీ సభ్యుల ప్రకారం, ఈ పూజా కార్యక్రమాల్లో సెంకుల్యాది మంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

# పౌరాణిక రత్న పురస్కారానికి ఆష్ఠ వాసి ఎన్నిక

**నిర్మల్ (మనవెలుగు) ఫిబ్రవరి 08:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం ఆష్ట గ్రామానికి చెందిన శ్రీ ఉద్దిరి నడ్పి గంగాధర్ శతాబ్ద కాలం నాటి పౌరాణిక నాటకాలను నేటికీ ప్రదర్శింప జేస్తూ అంతరించి పోతున్న కళలకు జీవం పోస్తున్నందుకు గాను పౌరాణిక రత్న పురస్కారాన్ని కైవసం చేసుకొనున్నట్టు తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రాజశ్రీ ఒక ప్రకటనలో తెలియజేసారు.ముధోల్ మండలం ఆష్ట గ్రామానికి చెందిన సంటెవ్వ-గంగారం లకు రెండవ సంతానమైన గంగాధర్ కి చిన్న వయసు నుంచే పౌరాణికం పట్ల మక్కువ ఉన్నందున వారి అన్న ఉద్గిరి పెద్ద గంగన్న ప్రోత్సహంతో ఈ రంగంలో అడుగు పెట్టి అరవై సంవత్సరాలు అవుతున్న కనుమరుగవుతున్న కళలకు జీవం పోస్తూ గ్రామంలో గల నూతన పౌరాణిక కళాకారులకు నాటకాలను నేర్పుతూ పంతులుగా పేరు తెచ్చుకున్నారు. ఈయన గురువైన సాయరెడ్డి వద్ద ద్వారా ఈ విద్యను నేర్చుకొని నేటికీ ప్రదర్శనలను కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు రుక్మంగాధర, డాంజ్జేయ, సీతా స్వయంవరం, సత్యహరిచంద్ర వంటి తదితర నాటకాలను గ్రామస్థుల సహాయంతో ప్రదర్శిస్తూ వయసుతో సంబంధం లేకుండా రేయింబవళ్ళు కళకి అంకితమయ్యారని తన కళా ప్రావిణ్యానికి గుర్తించి ఈ పురస్కారానికి ఎన్నిక చేసినట్టు అధ్యక్షులు రాజశ్రీ తెలిపారు.సకల కళా వల్లభునిగా గంగా ప్రసాద్..ముధోల్ మండలం ఆష్ట గ్రామానికి చెందిన సాట్ల గంగా ప్రసాద్ వృత్తిరీత్య స్వర్ణ కారులైనప్పటికి జానపద కళా రూపాలకు జీవం



పోస్తూ గత ముప్పై సంవత్సరాలుగా కళలో ఆరితేరుతున్నారు. సాట్ల గంగాధర్ - భగీరథల మొదటి సంతానమైన గంగా ప్రసాద్ చిన్నప్పటి నుండి కళకే అంకితమై అటు స్వర్ణకారుణిగా ఇటు జానపద కళాకారునిగా, గాయకునిగా, 1987 నుండి మ్యాజిక్ షో ల ద్వారా ప్రజల్లో ఉండే మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. సమాచార పౌరసంబంధాల శాఖ ద్వారా కొన్ని వెయ్యిల ప్రదర్శనలు పల్లె సుద్దులు, వీధి నాటకాలు, రచయిత గా కొనసాగుతూ ఇప్పటికీ ప్రదర్శిస్తున్న పౌరాణికంలో హాస్య నటుడిగా మంచి గుర్తింపును పొందుతున్నారు. ఇన్ని కళలకు జీవం పోస్తున్న సాట్ల గంగా ప్రసాద్ కి సకల కళా వల్లభ జ్ఞాన పురస్కారాన్ని ఈ నెల పదకొండవ తారీఖున జరిగే తెలంగాణ సంస్కృతిక కళా సంస్థ పన్నెండవ వార్షికోత్సవ సందర్బంగా అందించనున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# మాత రమాబాయి అంబేద్కర్

## మహిళలకు ఆదర్శప్రాయురాలు

**ముధోల్ (మనవెలుగు) పీబ్రవరి 08 :-** మహిళలకు రమాబాయి అంబేద్కర్ ఆదర్శప్రాయురాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ నాగ్సన్ నగర్లోని శిల్ శాంతి బుద్ధ విహార ఆవరణలో శుక్రవారం రాత్రి భీమ్ సేన యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయ్ అంబేద్కర్ 127వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని గౌతమ బుద్ధుడు-భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాత రమా బాయి అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే రామారావు పటేల్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో వారి సతీమణి రమాబాయ్ కృషి మరువలేనిదని కొనియాడారు. రమాబాయ్ ప్రతి మహిళకు ఆదర్శమూర్తి అని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరు రమాబాయ్ చరిత్రను తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎంతో కఠినమైన పరిస్థితుల్లో సైతం ధైర్యాన్ని విడవకుండా బాబా సాహెబ్ కు సహకరించిన తీరు మరువలేనిదన్నారు. దేశవ్యాప్తంగా మహానీయుల జయంతి ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. మొదటిసారిగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్



సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం అభినందనీయమన్నారు. మహానీయుల ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అదేవిధంగా రమాబాయ్ జయంతిని పురస్కరించుకుని నాక్షన్ నగర్ లో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం తిలకించడానికి వచ్చిన ప్రేక్షకులకు గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ మహాసభ పదాధికారులు, స్థానిక నాయకులు, బిడిసి సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు సమీపంలోనే ఇటుక బట్టి

## - కాలుష్యంతో ప్రమాదంలో విద్యార్థుల ఆరోగ్యం

**ముధోల్ (మన వెలుగు ) ఫిబ్రవరి 08 :** ముధోల్ మండలం ముద్గల్ గ్రామపంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామమైన న్యూ ముద్గల్లోని ప్రాథమిక పాఠశాల సమీపంలోని ఇటుక బట్టీను ఏర్పాటు చేశారు. గ్రామంలోని విద్యార్థులు పాఠశాలలో విద్యను అభ్యసించడానికి వస్తుంటారు. అయితే సమీపంలోని ఇటికబట్టి ఏర్పాటు చేయడంతో వాటి నుండి వెలువడే కాలుష్యంతో విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటుక బట్టి యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా గ్రామ సమీపంలోనే బట్టీలను ఏర్పాటు చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు మాత్రం తమకు అంటి ముట్టనట్లుగా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తుందని స్థానికులువా పోతున్నారు. ఇటుక బట్టీల్లో ఉపయోగించే కట్టెలు, బొగ్గు కాల్చడం వల్ల విడుదల అయ్యే కార్బన్ మోనాక్సైడ్- కార్బన్



డయాక్సైడ్- నైట్రోజన్ వల్ల పరిసర ప్రాంతాల్లో ఆక్సిజన్ శాతం తగ్గిపోయి ప్రజలు శ్వాస సంబంధిత రోగాల బారిన పడే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలోని పాఠశాలకు సమీపంలో ఉన్న ఇటికబట్టి యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# తెల్ల రేషన్ కార్డు దరఖాస్తు చేసుకో వడానికి ప్రజలు మోసపోయారు

**ముధోల్ (మనవెలుగు) ఫిబ్రవరి 08 :** కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు లు మీ సేవలో చేసుకోవాలని నిన్నటి నుండి సోషల్ మీడియా లో ప్రచారం కావడంతో ప్రజలందరూ మీ సేవ సెంటర్ల వద్ద క్యూ కట్టారు.కాని ప్రజలకు మళ్ళీ మోసమే జరిగింది.తీరా మీ సేవలో అప్లయ్ చేసుకుందామని వెళ్లే సరికి మీ సేవ సెంటర్ ఆపరేటర్స్ ఇలా వివరణ ఇవ్వడం జరిగింది.ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించిన మాన్యువల్ దరఖాస్తులను పరిశీలించి, ఆ దరఖాస్తుల ఆధారంగానే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపింది.అందుకే డూప్లికేట్ ప్రక్రియను నివారించేందుకు మీసేవా కేంద్రాల ద్వారా మరోసారి కొత్త దరఖాస్తుల స్వీకరణను నిలిపివేసింది.అని చెప్పడంతో నిరాశగా వెనుతిరిగి వెళ్లిపోయారు.ఏది ఏమైన ప్రజలకు మాత్రం రేషన్ కార్డు వస్తుందో లేదో అని చాలా ఆందోళన చెందుతున్నారు. ఇలా మోసపూరిత ప్రకటనల ద్వారా ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం అస్సలు సహించేది లేదని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు డిమాండ్ చేయడం జరిగింది.

# 362 క్వింటాళ్ల అక్రమ పీడీఎస్ బియ్యం పట్టివేత

## - పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి అధిక ధరకు విక్రయించే ముఠాను ఛేదించిన పోలీసులు

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 08:-** భైంసా పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న 362 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని నిర్మల్ జిల్లా పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి భైంసా ఎక్స్ రోడ్ వద్ద మహారాష్ట్ర నుంచి నిర్మల్ వైపు వస్తున్న 12 టైర్ల లారీ అనుమానాస్పదంగా ఉండడంతో పోలీసులు తనిఖీ చేయగా, బియ్యం అక్రమ రవాణా వ్యవహారం బయటపడింది. కార్ యజమాని ఫిర్యాదుతో భైంసా పోలీసులు స్పందించి, అనుమానాస్పదంగా సమాధానాలు ఇచ్చిన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్పీ, ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని పంపించి లారీలోని



బియ్యాన్ని పరిశీలించగా, అది పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్నగా మారుస్తున్న ముఠా నిర్వర్తిస్తున్న అక్రమ రవాణా అని గుర్తించారు. ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, “నిర్మల్ జిల్లాలో పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, మహారాష్ట్రలోని గోప్యమైన మిల్లుల్లో పాలిష్ చేసి కొత్త బ్రాండ్లతో విక్రయించే వ్యవస్థను ఛేదించాం. ఇలాంటి అక్రమ దందాలపై కఠిన చర్యలు తీసుకుంటాం,” అని తెలిపారు. ఈ కేసును మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్‌కు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారని, నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వెల్లడించారు. ఈ దాడిలో విశేషంగా పనిచేసిన పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు

# ట్రిపుల్ ఐటీ దత్తత నుండి తప్పుకున్న ఎస్పీ

**బాసర (మన వెలుగు) ఫిబ్రవరి 08 :** బాసర ట్రిపుల్ ఐటీ ని గత మూడు నెలల క్రితం దత్తత తీసుకున్న ఎస్పీ, దత్తత నుండి తప్పుకొన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే%. బాసర ట్రిపుల్ ఐటీ లో తరచూ గతంలో ఆందోళనలు, విద్యార్థుల ఆత్మహత్యలతో వార్తలకు ఎక్కేది. అయితే గత కొన్ని నెలలుగా నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ట్రిపుల్ ఐటీ ని దత్తత తీసుకోని ట్రిపుల్ వీసీ సహకారంతో విద్యార్థుల కోసం పలు అవగాహన కార్యక్రమలు ఏర్పాటు చేసి మనోధైర్యాన్ని నింపారు. ఎస్పి దత్తత తీసుకున్నప్పటి నుండి ట్రిపుల్ ఐటీ లో ఎలాంటి ఆందోళనలు జరగలేదు. విద్యార్థులతో మమేకమై తరచూ ట్రిపుల్ ఐటీలో జరిగే సమావేశాలకు ఎస్పీ ప్రత్యేకంగా హాజరై విద్యార్థులతో మాట్లాడేది. ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులు నేరుగా ఎస్పీకే ఫోన్ చేసి చెప్పేవారట. దీంతో ట్రిపుల్ ఐటీలో శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ఎస్పీ తగు జాగ్రత్తలు తీసుకున్నారు. పదో రోజు ల క్రితం ఎస్పీ ట్రిపుల్ ఐటీ దత్తత నుండి తప్పుకోని వేరే పాఠశాల ను దత్తత తీసుకుంది. ఇది ఇలా ఉండగా ట్రిపుల్ ఐటీ లో విద్యార్థులు పరీక్షలు బాగానే రాశారు. అయితే ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో కొంతమంది విద్యార్థులు ఫెయిల్



అయినట్లు ఫలితాలు వచ్చాయి. దీంతో కొంతమంది విద్యార్థులు శుక్రవారం మేము పరీక్షలు బాగానే రాశామని ఎందుకు ఫెయిల్ చేశారని సంబందిత అధికారిని నిలదీశారు. రివాల్యుయేషన్లో కొంతమంది విద్యార్థులు పాస్ అయ్యారు. దీంతో విద్యార్థులు ఆందోళన కు దిగటం చర్చనీయాంశం గా మారింది. కొద్ది నెలలుగా ప్రశాంతంగా ఉన్న ట్రిపుల్ ఐటీ మరోసారి వార్తలకు ఎక్కటం గమనార్హం. ట్రిపుల్ ఐటీ దత్తత నుండి ఇటీవలే తప్పుకున్నట్లు ఎస్పీ జానకి షర్మిల నవతెలంగాణ కు శనివారం తెలిపారు. కడెం మండలంలో ఓ పాఠశాల ను దత్తత తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో భాజాపాను బలోపేతం చేద్దాం

**ముధోల్ మన వెలుగు ఫిబ్రవరి 08 :** నర్సాపూర్ (జి )రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నిర్మల్ మాజీ మండలాధ్యక్షులు,బిజెపి నాయకులు వి.సత్యనారాయణ గౌడ్ తెలిపారు. శనివారం నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి భాజపా మండల పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బరికుంట నరేందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో,అభివృద్ధి సంక్షేమ రంగాల్లో దేశం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మండలంలో మండలంలో భాజపా పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. అధిష్టానం సూచించిన పార్టీ కార్యక్రమాలను మండలంలో విజయవంతంగా చేయాలని తెలిపారు. ఈ సన్మాన



కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షులు అరుణ్ సింగ్ ఠాకూర్,నాయకులు ప్రవీణ్,దత్తురామ్,రమేష్ రెడ్డి,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్పీ కాలనీలో మహిళలకు అన్యాయం

## అండగా నిలిచిన బస్తీ వాసులు

**కూకట్పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 09:** వివేకానంద నగర్ డివిజన్ ఆర్పీ కాలనీ రోడ్ నెంబర్ 6 సర్వే నంబర్ 347 ఇంటి నంబర్ 4-36-65,120 గజాల స్థలం యజమాని కుమ్మరి శివకుమార్ భార్య కుమ్మరి పెంటమ్మ తండ్రి పేరు కుమ్మరి లక్ష్మయ్య, భార్య పెంటమ్మ పుట్టు మూగ చెవుడు భార్యకు తెలియకుండా ఆ స్థలాన్ని 20 గజాలు అమ్మినాడు మళ్లీ కొంతకాలం తర్వాత 100 గజాలు కూడా అమ్మేశాడు ఎవరైతే స్థలాన్ని కొన్నారో వారి వద్దకు పెంటమ్మ వెళ్లి నాకు తెలియకుండా మీరు కొనడం ఇది అన్యాయమని పెంటమ్మ ప్రశ్నించారు చివరికి ఏమి చేయలేక ఆ స్థలాన్ని అడగడానికి వస్తే స్థలం వద్ద మిమ్మల్ని చంపేస్తాము అని బెదిరింపులకు పాలపడుతున్నారని వాపోయింది తన భర్త శివకుమార్ తనను ఏప్పటికీ వేధిస్తూ కొట్టడంతో పెంటమ్మ తమ్ముడు వచ్చి అతను వాళ్ళ గ్రామంకు తీసుకొని వెళ్ళాడు అదే చనువు చేసుకుని మొత్తం అమ్మేడని భార్య ఏడుస్తూ బస్తీ వాసనను ఆశ్రయించారు అదేవిధంగా తన భర్త ను దుర్గాప్రసాద్ అనే వ్యక్తి గత పది సంవత్సరాలుగా తన దగ్గర వాచ్మెన్ గా పెట్టుకొని కనీస వేతనం కూడా ఇవ్వకుండా పని చేయించుకున్నాడు దానివల్ల మా ఇంట్లో తినడానికి ఆహారం లేక



కొన్ని రోజులు మా తమ్ముడు దగ్గరికి వెళ్లి వచ్చాను అదే ఆసరా తీసుకొని దుర్గాప్రసాద్ మాటలు విని అమ్మాడు దగ్గర స్థలానికి కొన్నవారు దంతాలపల్లి బాబురావు, ఆ స్థలాన్ని అమ్మిన విషయం తెలిసిన వెంటనే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో కంప్లీట్ ఇవ్వడం జరిగింది, పోలీస్ స్టేషన్లో పోలీస్ వారు ముందు బస్తి పెద్దలను సంప్రదించండి అనడంతో బస్సు పెద్దలను సంప్రదించడం జరిగింది దుర్గా ప్రసాద్ ను తన భర్తను నా ముందుకు తీసుకొస్తే నేను ప్రశ్నిస్తానని అనగా మాకు తెలియదు అంటూ బుకాయిస్తున్నారు దుర్గాప్రసాద్ అనే వ్యక్తి మా ఆయనను దాచిపెట్టారని వాపోయింది బస్తీ పెద్దలు ఆ స్థలాన్ని కొనే ముందు కూడా బాబురావు సాలయ్యకు కొనకండి తన భార్య ఉంది భార్యకు చెప్పి పెద్దలకు సమక్షంలో కొనాలని వివరించిన బస్తీ పెద్దల మాటను పెడచెవిన పెట్టారు. పెంటమ్మ వచ్చి బస్తీ పెద్దలను కలిసి తన గూడును వివరించుకుంది బస్తి పెద్ద పెద్దలు అందరూ ఏకమై తన పక్షాన న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో పాల్గొన్న వారుబస్తీ కమిటీ పెద్దలు మహిళలు యువకులు ప్రతి ఒక్కరు పెంటమ్మ పక్షాన నిలబడ్డారు

# పారిశుద్ధ్య కార్మికురాలి కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 08:-** లోకేశ్వరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న తోకల లావణ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆమె కుటుంబానికి మద్దతుగా ఉపాధ్యాయ బృందం రూ. 25,000 ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. మృతురాలి భర్త మచ్చేందర్‌కు ఉపాధ్యాయులు సాంత్వన చెప్పారు. లావణ్య నిబద్ధతతో పాఠశాలలో విధులు నిర్వహించిందని, ఆమె కుటుంబానికి మద్దతుగా సహాయ కార్యక్రమాలు చేపడతామని ఉపాధ్యాయులు తెలిపారు. గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు



కలిసి మృతురాలి కుటుంబానికి భరోసా ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందని, వీరి సంక్షేమానికి

# ఒడియా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ ఫెస్టివల్ సందడి

**శేర్లింగంపల్లి (మనవెలుగు) ఫిబ్రవరి 09:** శిల్పారామం మాదాపూర్ లో రెండవ రోజు స్వాభిమాన్ ఒడియా ఉమెన్స్ వరల్డ్ వారి ఒడియా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ ఫెస్టివల్ సందడిగా సాగుతుంది. సూర్యనారాయణ పాణిగ్రాహి జనరల్ మేనేజర్ , ఎన్టీపీసీ ,సత్యజిత్ త్రిపాఠి , మేనేజర్ ఐ ఆర్ డి ఏ,సునీత జైన్ సైంటిస్ట్ , డిఆర్డిఓ , గణేష్ సుభుడి, వైస్ ప్రెసిడెంట్ మైండ్ స్పేస్ వారు ముఖ్య అతిధులుగా విచ్చేసారు. సంబల్పూరి ఫోక్ డాన్స్, పైకా డాన్స్, మయూరభంజ్ ట్రైబల్ మార్షల్ ఆర్ట్ , సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఒడియా ఫుడ్ మరియు చేనేత హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# ఢిల్లీ విజయం చారిత్రాత్మకం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 08:- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయం సాధించడంతో ఆ విజయం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవినీతిపరులను ప్రజలు ఇంటికి సాగనంపుతార నడానికి ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమన్నారు. మూడో సారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీఢిల్లీలో జీరో లోనే ఉందని ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని నమ్మేస్థితిలో లేరన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో దేశం సుభిక్షంగా ఉందని, ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకున్నా రన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్టం లో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలోనే ప్రజలు విసుగుచెందారని ఎమ్మెల్సి ఎన్నికల తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయడంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం



చేశారు

# 268 మంది డ్రంక్ డ్రైవర్లు వారాంతపు నియంత్రణలో పట్టుబడ్డారు

**శేర్లింగంపల్లి (మనవెలుగు) ఫిబ్రవరి 09:** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ( సిటిపి) తాగి డ్రైవింగ్‌కు వ్యతిరేకంగా కఠినమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు, ఫలితంగా 268 మంది పట్టుబడ్డారు. ఈ ఆపరేషన్‌లో 223 ద్విచక్ర వాహనాలు,10 మూడు చక్రాల వాహనాలు, 33 నాలుగు చక్రాల వాహనాలు, 2 ట్రక్కులను సీటీపీ స్వాధీనం చేసుకుంది. పట్టుబడిన వారిలో 35 మంది వ్యక్తులు ఉన్నారు, ఇది ప్రజల భద్రతకు గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది. తదుపరి చట్టపరమైన చర్యల కోసం నేరస్తులందరూ కోర్టు ముందు హాజరు పరచబడతారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైన వ్యక్తులను అరెస్టు చేసి, ప్రాసిక్యూట్ చేస్తారు, దీనికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు





శిక్ష,జరిమానా విధించబడుతుంది. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

## - జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగిన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) ఫిబ్రవరి 08 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ చిన్న, మధ్య తరగతి పత్రికల విలేకరుల సమావేశం సూరారంలోని వీఐపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. పలు సమస్యలపై చర్చించిన జర్నలిస్టులు చిన్న, మధ్యతరగతి పత్రికల విలేకరుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జర్నలిస్టు మిత్రులు హడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ప్రతినిధులుగా మాదగారి సుగ్రీవుడు, డప్పు రామస్వామి, గుడుగుల నర్సింగ్ రావు, డా. ఎల్లంపల్లి నర్సింలు, జుట్టు సాయి,



కృష్ణ పంతులు, పి. గణేష్, గోపాల్ రెడ్డి, బాన్స్వాడ వెంకటేష్, వాసాల బాలరాజ్, ఆకుల రమేష్, రాజమణి, మంజుల రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వారిని తోటి జర్నలిస్టులు షాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న, మధ్య తరగతి పత్రికల జర్నలిస్టుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. వీరికి స్థానిక కేబుల్ టీవీ అసోసియేషన్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు.

# సిసిఎల్ ప్రారంభం

సెలబ్రిటి క్రికెట్ లీగ్ 2025 ఈ రోజు నుంచి గ్రాండ్‌గా ప్రారంభం కానుంది. 11వ సీజన్‌కు సంబంధించి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టాలీవుడ్, కోలీవుడ్, శాండిల్ వుడ్ , మాలీ వుడ్ , బాలీవుడ్ సినీ తారలు క్రికెట్ మైదానంలో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. మొత్తం 8 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్ మార్చి 2వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ రోజు తొలి రోజు మ్యాచ్‌లలో మధ్యాహ్నం 2 గంటలకు చెన్నై రైనోస్ జం బెంగాల్ టైగర్స్ మధ్య తొలి పోరు జరుగనుంది. అదే రోజు సాయంత్రం 6 గంటలకు తెలుగు వారియర్స్ జం కర్ణాటక బుల్డోజర్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు బెంగళూరు వేదికగా జరుగనున్నాయి. క్రికెట్‌తో పాటు సినిమాటిక్ గ్లామర్ మేళవింపుతో ఈ టోర్నీ అభిమానులకు వినోదాన్ని అందించనుంది. ఈ సీజన్‌లోనూ తెలుగు వారియర్స్ విజేతగా నిలుస్తుందా? లేక మరే ఇతర జట్టు టైటిల్‌ను గెలుచుకుంటుందా? అనే ఉత్కంఠ నెలకొంది. గత సీజన్‌ల్లో మంచి ప్రదర్శన కనబరిచిన జట్లు ఈసారి మరింత స్ట్రాంగ్‌గా ఆడేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ టోర్నీలో నటీనటులు తమ క్రికెట్ స్కిల్స్ ప్రదర్శిస్తూ అభిమానులను అలరించనున్నారు. తెలుగు ప్రేక్షకులకు మరింత ఆసక్తి కలిగించేలా ఈ నెల 14,




15వ తేదీల్లో హైదరాబాద్‌లో నాలుగు మ్యాచ్‌లు జరగనున్నాయి. వీటి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. క్రికెట్ ప్రేమికుల కోసం సినీ తారల మ్యాచ్‌లు మరింత ఉత్సాహభరితంగా మారనుండటంతో వీక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ కేవలం క్రీడానికే కాకుండా సినీ పరిశ్రమల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పేందుకు సహాయపడుతోంది. టికెట్లు ఇప్పటికే హాట్‌కేక్‌లా అమ్ముడవుతున్నాయి. మరి, ఈ సీజన్‌లో ఏ జట్టు ఛాంపియన్‌గా నిలుస్తుందో చూడాలి!

# టీమిండియా వన్డే

## టీ20 జట్లకు కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా..?



భారత వన్డే, టెస్టు జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ప్రస్తుతం ఫామ్ లేక ఇబ్బంది పడుతున్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్, ఆ తర్వాత రంజీ ట్రోఫీ, ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలోనూ విఫలమయ్యాడు. నాగ్‌పూర్ వన్డేలో రోహిత్ 2 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ రాణించలేకపోతే రోహిత్ నుంచి కెప్టెన్సీని తప్పించి హార్దిక్ పాండ్యాకు అప్పగించవచ్చని ఇప్పుడు ఓ కొత్త నివేదిక వెల్లడించింది. రోహిత్ శర్మ సారథ్యంలోని ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా రాణించలేకపోతే, హార్దిక్ కొత్త కెప్టెన్‌గా మారవచ్చని దైనిక్ భాస్కర్‌లో ఓ నివేదిక వచ్చింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ హార్దిక్ పాండ్యాను ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా చేయాలని కోరుకున్నారని, అయితే రోహిత్ శర్మ, అజిత్ అగార్కర్‌లు శుభమాన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా చేయాలని కోరినట్లు వార్తలు వచ్చాయి. ఇంతలో సూర్యకుమార్ యాదవ్ ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే టీ20 జట్టు కమాండ్‌ను కూడా హార్దిక్‌కు అప్పగించే అవకాశం ఉందని నివేదికలో పేర్కొన్నారు.హార్దిక్‌కు అన్యాయం జరిగిందని బీసీసీఐ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ లోపల చాలా మంది నమ్ముతున్నారు. ఫిట్‌నెస్ సంబంధిత సమస్యల కారణంగా అతను కెప్టెన్సీని కోల్పోవలసి వచ్చింది. కానీ అతని వ్యక్తిగత ఫామ్ అద్భుతంగా ఉంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ గురించి చెప్పాలంటే.. అతను ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టీ20 ఇన్నింగ్స్‌లలో 28 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇలాంటి పరిస్థితుల్లో సూర్య నుంచి కెప్టెన్సీని తీసుకుని హార్దిక్‌కు అప్పగించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తొలి వన్డేలో ఇంగ్లండ్‌పై భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో మ్యాచ్ ఫిబ్రవరి 9న కటక్‌లో, మూడో మ్యాచ్ ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరగనుంది. ఇకపోతే ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ తర్వాత భారత్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొననుంది. ఈ ట్రోఫీలో భారత్ విజయం సాధిస్తే రోహిత్ శర్మ భవిష్యత్తుకు ఏ ఢోకా ఉండదు. ఒకవేళ మొదట్లోనే టీమిండియా ఇంటి బాట పడితే జట్టులో అనేక మార్పులు చేసుకోనున్నాయి. అందులో ముఖ్యంగా వన్డే జట్టు కెప్టెన్సీ పాండ్యా చేతుల్లోకి వెళ్లడం.

# బీసీసీఐ మరో కీలక సమావేశం

రెండు నెలల వ్యవధిలో బీసీసీఐ రెండో ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసింది. మార్చి 1న జరిగే ఈ సమావేశంలో కొత్త సంయుక్త కార్యదర్శిని ఎన్నుకోనున్నారు. దాదాపు నెల రోజులుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. గత నెలలో జై షా స్థానంలో దేవ్‌జిత్ సైకియా బీసీసీఐ కొత్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఈ పోస్టు ఖాళీగా ఉంది. భారత క్రికెట్ బోర్డు రాజ్యాంగం ప్రకారం.. ఏదైనా సందర్భంలో పోస్టు ఖాళీ అయితే దానిని 45 రోజుల్లోగా భర్తీ చేయాల్సి ఉంటుంది. ఖాళీగా ఉన్న జాయింట్ సెక్రటరీ పోస్టుల భర్తీకి బీసీసీఐ మార్చి 1న ప్రత్యేక సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కొత్త సెక్రటరీ దేవ్‌జిత్ ఫిబ్రవరి 6న %ూ+వీ%కి సంబంధించి అన్ని రాష్ట్ర సంఘాలకు నోటీసు పంపారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశం జరగనుందని సమాచారం. నిబంధనల ప్రకారం ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసేందుకు 21 రోజుల ముందుగానే అన్ని రాష్ట్ర సంఘాలు నోటీసులివ్వాలి. గత %ూ+వీ%లో జరిగిన ఎన్నికలలో దేవ్‌జిత్ సైకియా బోర్డ్ కొత్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కోశాధికారి బాధ్యతను ప్రభతేజ్ సింగ్ భాటియాకు అప్పగించారు. ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



బీసీసీఐ కొత్త జాయింట్ సెక్రటరీ రేసులో చాలా మంది పేర్లు ఉన్నాయి. ఈ జాబితాలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అభిషేక్ దాల్మియా పేరు ముందంజలో ఉంది. అదే సమయంలో ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ చీఫ్ రోహన్ జైట్లీ పేరును కూడా పరిశీలించవచ్చు. ముంబై క్రికెట్ అసోసియేషన్‌తో సంబంధం ఉన్న సంజయ్ నాయక్ కూడా రేసులో ఉన్నారు. సెక్రటరీ, ట్రెజరర్ మాదిరిగానే జాయింట్ సెక్రటరీని ఎంపిక చేసేందుకు ఎలాంటి ఎన్నికలు జరగవని భావిస్తున్నారు.

# ఆర్సీబీకి జోష్ హేజిల్‌వుడ్ రూపంలో సమస్యలు

ఐపీఎల్ ప్రారంభానికి సమయం దగ్గర పడుతుంది. ఇంగ్లాండ్ సిరీస్ తర్వాత ఛాంపియన్ ట్రోఫీ మొదలవుతుంది. ఈ టోర్నీ ముగిసిన వెంటనే ఐపీఎల్ ప్రారంభమవుతుంది. ఇందుకోసం ఫ్రాంచైజీలు జట్లను సిద్ధం చేస్తున్నాయి. అంతర్జాతీయ టోర్నీలలో ఆటగాళ్ల ప్రదర్శనపై కూడా జట్ల ఓనర్లు ఓ కన్నేసి ఉంచారు. కొందరు రాణిస్తుండగా మరికొందరు బ్యాడ్ ఫామ్ తో టెన్షన్ పెడుతున్నారు. మరోవైపు ఆటగాళ్ల గాయాల బెడద పట్టుకుంది. 17 సీజన్లు గడిచినా.. ఒక్క టైటిల్ నోచుకోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతి సీజన్లో హాట్ ఫేవరెట్ గానే బరిలోకి దిగుతుంది. గడిచిన సీజన్లో అద్భుతంగా రాణించి టైటిల్ వేటలో పోటీ పడింది. కానీ అదృష్టం కలిసి రాక చివర్లో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ జట్టుకు తలనొప్పిగా మారాడు. మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ ని 12.50 కోట్లకు కొనుగోలు చేసింది. దీనికి ముందు కూడా అతను ఐపీఎల్‌లో ఆర్‌సిబి తరపున ఆడాడు. కానీ వచ్చే సీజన్లో హాజిల్‌వుడ్ ఆడటం కష్టంగానే కనిపిస్తుంది. ఇదే జరిగితే ఆర్సీబీ దెబ్బ ఎదురుదెబ్బ తగిలినట్లే అవుతుంది. ఇటీవల జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా జోష్ హేజిల్‌వుడ్ గాయపడ్డాడు. హాజెల్‌వుడ్ ఇంకా ఫిట్‌గా లేదు. దీంతో



ఛాంపియన్స్ ట్రోఫీ నుండి కూడా నిష్క్రమించే అవకాశం ఉంది. జోష్ హాజిల్‌వుడ్ 2020 నుండి 2023 వరకు ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మరోవైపు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కూడా గాయపడ్డాడు. అతను కూడా ఛాంపియన్స్ ట్రోఫీ నుండి వైదొలగొచన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కమ్మిన్స్ కాలి గాయంతో బాధపడుతున్నాడని, దీంతో ఐసిసి టోర్నమెంట్‌లో ఆడే అవకాశం లేదని ఆస్ట్రేలియా ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ ధ్రువీకరించారు. ఇదే జరిగితే ఆస్ట్రేలియాపై భారీ ఎఫెక్ట్ పడే అవకాశం ఉంది.

# వన్డేలోనూ తేలిపోతున్న రోహిత్..

## టీమిండియాకు భారంగా హిట్ మ్యాన్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భారత క్రికెట్‌పై తనదైన ముద్ర వేశాడు. ముఖ్యంగా వన్డే ఫార్మాట్‌లో రోహిత్‌కు కళ్లు చెదిరే రికార్డు ఉంది. వన్డేల్లో సెంచరీ చేయడమే గొప్ప అంటే అతను మూడు సార్లు డబుల్ సెంచరీలతో కదం తొక్కా డు. దీన్ని బట్టి అతని బ్యాటింగ్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకోవచ్చు. కానీ కొంత కాలంగా రోహిత్ తన స్థాయికి తగ్గ ఆటను కనబరచడంలో విఫలమవుతున్నాడు. ఇటీవల న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్టు సిరీస్‌లలో విఫలమయ్యాడు. అంతకుముందు జరిగిన పరిమిత ఓవర్ల సిరీస్‌లోనూ తేలిపోయాడు. ఫామ్‌ను అందిపుచ్చుకునేందుకు ముంబై తరఫున రంజీల్లో సయితం ఆడాడు. అయితే రంజీలో కూడా విఫలమయ్యాడు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ ఘోర వైఫల్యం చవిచూశాడు. తాజాగా ఇంగ్లండ్‌తో నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి వన్డేలో కూడా తేలిపోయాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యాడు. ఏడు బంతులు ఆడి రెండు పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. రానున్న ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో రోహిత్ పేలవమైన ఫామ్ జట్టును కలవరానికి గురి చేస్తోంది. వరుస వైఫల్యాలు చవిచూస్తున్నా రోహిత్ తన బ్యాటింగ్ మెరుగు పరుచుకోవడంపై దృష్టి సారించడం లేదు. ప్రతిసారి చెత్త బ్యాటింగ్‌తో నిరాశ ప రుస్తున్నాడు. ఒకప్పుడూ వన్డేల్లో ఎదురులేని బ్యాటర్‌గా ఉన్న రో హిత్ ఇటీవల కాలంలో చాలా మ్యా చుల్లో రెండంకెల స్కోరును సయితం అందుకోలేక పోతున్నాడు. అతని వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా మారింది. టెస్టు సిరీస్‌లలో విఫలమైన రోహిత్ తనకు కలిసి వచ్చే



వన్డేల్లోనైనా జట్టుకు అండగా నిలుస్తాడని భావిస్తే నిరాశే మిగులుతోంది. ఇప్పటికైనా రోహిత్ తన ఆటను మెరుగు పరుచుకోవడంపై దృష్టి సారించాలి. సాధ్యమైనంత ఎక్కువగా నెట్స్‌లో శ్రమించాల్సి ఉంటుంది. రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో రోహితే టీమిండియాకు కీలకం అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే అతను ఫామ్ లేమీతో బాధపడుతుండడం జట్టుకు ఇబ్బందిగా మారింది. మిగిలిన రెండు వన్డేల్లోనైనా రోహిత్ తన స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచాల్సి ఉంటుంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన రోహిత్ చెలరేగితే టీమిండియా బ్యాటింగ్ కష్టాలు చాలా వరకు తేలిపోతాయి. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి అతను జట్టుకు శుభారంభం అందించాల్సి ఉంది. రోహిత్ గాడిలో పడితే మిగిలిన రెండు వన్డేల్లో ఇంగ్లండ్ బౌలర్లకు ఇబ్బందులు ఖాయం. అయితే రోహిత్ ఫామ్‌ను అందుకుంటాడా లేక పేలవమైన ఫామ్‌తో మరోసారి తేలిపోతాడ అనేది వేచి చూడాల్సిందే.

# ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా

శ్రీలంకతో జరుగుతున్న రెండో, చివరి టెస్టులో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ లో 257 పరుగులకు ఆలౌటైంది. దినేశ్ చండీమల్ (74), వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ 85 (నాటౌట్) జట్టుకు అండగా నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్, కునెమన్, లియాన్ మూడేసి వికెట్లను పడగొట్టారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ చేపట్టిన ఆస్ట్రేలియా శుక్రవారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (21), వన్‌డౌన్‌లో వచ్చిన మార్నస్ లబుషేన్ (4) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేక పోయారు. మరోవైపు ఓపెనర్ ఉస్మాన్ ఖ్వాజా 36 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. దీంతో ఆస్ట్రేలియా 91 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయింది. ఈ దశలో ఇన్నింగ్స్‌ను



మెరుగు పరిచే బాధ్యతను కెప్టెన్ స్టీవ్ స్మిత్, వికెట్ కీపర్ అలెక్స్ కారే తమపై వేసుకున్నారు. ఇద్దరు లంక బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. ఈ జోడీని విడగొట్టేందుకు లంక బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. స్మిత్ రక్షణాత్మకంగా బ్యాటింగ్ చేశాడు. కారే దూకుడును ప్రదర్శించాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన స్మిత్ 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 120 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. ఇక ధాటిగా ఆడిన కారే 156 బంతుల్లో 13 ఫోర్లు, రెండు సిక్సర్లతో అజేయంగా 139 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా ఈ మ్యాచ్‌లో ఇప్పటికే 73 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించింది.

# ఎయిర్‌టెల్‌కు 'టారిఫ్'ల ఫలాలు

ప్రయివేటు టెల్కోలు గతేడాది జులైలో భారీగా పెంచిన టారిఫ్ ఛార్జీలు వాటి ఖజానాను కళకళలాడేలా చేస్తున్నాయి. భారతీ ఎయిర్‌టెల్ 21 శాతం వరకు పెంచిన టారీఫ్‌లతో కంపెనీ లాభాలు బహుళ రెట్లు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో సంస్థ నికర లాభాలు ఐదు రెట్లు పెరిగి రూ.16,134.6 కోట్లకు ఎగిశాయి. 2023-24 ఇదే క్యూ3లో రూ.2,876.4 కోట్ల లాభాలు నమోదు చేసింది. దేశంలోనే రెండో అతిపెద్ద ప్రయివేటు టెల్కోగా ఉన్న ఎయిర్‌టెల్ క్రితం క్యూ3లో 19 శాతం వృద్ధితో రూ.45,129.3 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.37,899 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. టారిఫ్‌ల పెంపునతో సగటు వినియోగదారుడి నుంచి రాబడి (ఎఆర్‌పీయూ) 17.78 శాతం వృద్ధితో రూ.245కి పెరిగింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.208 ఎఆర్‌పీయూ నమోదయ్యింది. గురువారం బీఎస్‌ఈలో భారతీ ఎయిర్‌టెల్ షేర్ 2.47 శాతం తగ్గి రూ.1,619.55 వద్ద ముగిసింది.

# రుణ గ్రహీతలకు రిలీఫ్
## 6.25 శాతానికి తగ్గిన రెపో రేటు

రుణగ్రహీతలకు శుభవార్త. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లతో పాటు ఇప్పటికే తీసుకున్న రెపో ప్రామాణిక రుణాలపై ఈఎంఐల భారం కూడా తగ్గనుంది. ఎందుకంటే, కీలక వడ్డీ (రెపో) రేటును 0.25 శాతం తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ శుక్రవారం ప్రకటించింది. దాంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగివచ్చింది. రెపో రేటును తగ్గించడం ఐదేళ్ల (2020 మే) తర్వాత ఇదే తొలిసారి. రెండున్నరేళ్ల సుదీర్ఘ యథాతథ స్థితి తర్వాత రెపోను సవరించడం కూడా ఇదే మొదటిసారి. అంతేకాదు, ఆర్‌బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టాక నిర్వహించిన తొలి ద్రవ్యపరపతి సమీక్షలోనే రేటు తగ్గింపునకు శ్రీకారం చుట్టడం మరో విశేషం. ద్వైమాసిక ద్రవ్యపరపతి సమీక్షలో భాగంగా సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) మూడు రోజులపాటు సమావేశమైంది. వృద్ధికి ఊతమిచ్చేందుకు వడ్డీ రేటును పావు శాతం తగ్గించాలని సభ్యులు ఏకగ్రీవంగా ఓటేశారు. పరపతి విధానంపై తటస్థ వైఖరిని మాత్రం అలాగే కొనసాగించాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. అత్తెసరు ఆదాయం, ధరాఘాతంతో సతమవుతున్న మధ్య తరగతి వర్గాలపై కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో వరాల జల్లు కురిపించింది. కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే వారికి రూ.12 లక్షల వరకు వార్షికాదాయంపై పన్ను ఊరట కల్పించింది. తాజాగా ఆర్‌బీఐ సైతం రుణగ్రహీతల కోసం వడ్డీ భారాన్ని తగ్గించింది. ఈ ఏడాది ఏప్రిల్ 7-9 తేదీల్లో తదుపరి సమీక్షను నిర్వహించనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. చాలాకాలంగా ఎదురుచూస్తున్న రుణగ్రహీతలకు రెపో తగ్గింపుతో కొంత ఉపశమనం లభించనుందని, ఆర్థిక వృద్ధికి సైతం ఈ నిర్ణయం దోహదపడనుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఆర్‌బీఐ నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు స్వాగతించాయి. ముమ్ముందు రెపో మరింత తగ్గేందుకు పునాదులు వేసిందన్నారు. పన్ను ఊరట ద్వారా వినియోగం పెంచేందుకు బడ్జెట్లో ప్రకటించిన



చర్యలకు రెపో తగ్గింపు మరింత తోడ్పడనుందన్నారు. ఆర్థిక పునరుద్ధరణకు దోహదపడనుందన్నారు. రెపో పావు శాతం తగ్గింపుతో రియల్టీ రంగానికి ప్రత్యక్ష ప్రయోజనం కొంతేనని.. గృహాలకు డిమాండ్ పుంజుకునేందుకు వడ్డీ రేట్లు మరింత తగ్గాల్సిన అవసరం ఉందని క్రెడాయ్ అభిప్రాయపడింది. వాహన రంగం మాత్రం సంతోషం వ్యక్తం చేసింది. టూవీలర్లు, చిన్న కార్ల విక్రయాలు పెరిగేందుకు తోడ్పడవచ్చని అభిప్రాయపడింది. భారత్ 7 శాతానికి పైగా వృద్ధిని సాధించగలదని, మనం అందుకోసం ఆకాంక్షించాలని ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా అన్నారు. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో జీడీపీ వృద్ధి రేటు 6.7 శాతానికి పెరగవచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది. మెరుగైన రబీ దిగుబడితో పాటు పారిశ్రామికోత్పత్తిలో పునరుద్ధరణ ఇందుకు దోహదపడనున్నాయని మల్హోత్రా అన్నారు. అలాగే, ఈసారి బడ్జెట్లో ప్రకటించిన పన్ను ఊరటతో ప్రైవే టు వినియోగానికి ఊతం లభించనుందని, ఇది కూడా వృద్ధికి చోదకంగా పనిచేయనుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో మాత్రం వృద్ధి రేటు 6.4 శాతానికి పరిమితం కావచ్చని ప్రభుత్వం ఈ మధ్యనే అంచనాలను విడుదల చేసింది.

# ఈ కారుపై రూ. 70,000 వరకు తగ్గింపు..!

భారత కార్ల మార్కెట్‌లో కార్ల ధరలు పెరుగుతూనే మరోవైపు కార్లపై తగ్గింపులు అమ్మకాలను పెంచుతూనే ఉన్నాయి. మారుతీ సుజుకి నుండి టాటా మోటార్స్ వరకు కార్లపై చాలా మంచి తగ్గింపు ఆఫర్లు ఉన్నాయి. ఈ నెలలో ఎవరైనా కొత్త కారు కొనాలని ఆలోచిస్తున్నట్లయితే టాటా ఒక భారీ ఆఫర్‌ను ప్రకటించింది. టాటా ఫిబ్రవరి 2025లో తన ఎలక్ట్రిక్ కారు పంచ్ ఈవీ పై రూ.70,000 వరకు తగ్గింపును ఆఫర్ చేసింది. టాటా మోటార్స్ వీ2024 మోడల్ పంచ్ ఈవీ పై గరిష్టంగా 70,000 రూపాయల వరకు తగ్గింపును అందిస్తోంది. అయితే వీ2025 మోడల్‌కు 40,000 రూపాయల వరకు తగ్గింపు లభిస్తోంది. డిస్కౌంట్ గురించి మరింత సమాచారం కోసం కస్టమర్‌లు తమ సమీప డీలర్‌షిప్‌ను సంప్రదించవచ్చు. ఆటోకార్ ఇండియాలో ప్రచురితమైన వార్త ప్రకారం డిస్కౌంట్ గురించి సమాచారం బయటికి వచ్చింది. టాటా పంచ్ ఈవీ ఎక్స్-షోరూమ్ ధర టాప్ మోడల్ కోసం రూ. 9.99 లక్షల నుండి రూ. 14.29 లక్షల వరకు ఉంటుంది. ఈ కారు 2 బ్యాటరీ ప్యాక్‌లతో అందించనున్నారు. దీని పరిధి 315 కిమీ,



421 కిమీ. ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక గొప్ప వాహనం. ఫీచర్ల గురించి చెప్పాలంటే.. ఇందులో 10.25-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఎయిర్ ప్యూరిఫైయర్, సన్‌రూఫ్ కూడా ఉన్నాయి. భద్రత కోసం కారులో 6-ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, 360-డిగ్రీ కెమెరా వంటి ఫీచర్లు ఉన్నాయి. టాటా పంచ్ ఈవీ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర టాప్ మోడల్ కోసం రూ. 9.99 లక్షల నుండి రూ. 14.29 లక్షల వరకు ఉంటుంది.

# టాప్ గేర్‌లో దూసుకుపోతున్న ఆటో రిటైల్ మార్కెట్..



దేశంలోని ఆటో మొబైల్ పరిశ్రమకు నూతన ఏడాది బాగా కలిసి వచ్చేలా ఉంది. తొలి నెల జనవరిలోనే ఆటో మొబైల్ రిటైల్ అమ్మకాలు జోరందుకున్నాయి. వార్షిక ప్రాతిపదికన ఏడు శాతం పెరిగి 22,91,621 యూనిట్లకు చేరుకున్నాయి. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏడీఏ) ఈ విషయాన్ని వెల్లడించింది. వివిధ విభాగాలలో డిమాండ్ విపరీతంగా పెరిగిందని తెలిపింది. గతేడాది ఇదే నెలలో 21,49,117 యూనిట్ల విక్రయాలు జరిగాయి. దేశమంతటా 26,500 డీలర్ షిప్ లతో ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏడీఏ) ఏర్పడింది. దీని అధ్యక్షుడు సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. జనవరిలో అన్ని రకాల విభాగాలలో పెరుగుదల నెలకొంది. టూ వీలర్స్, త్రీ వీలర్, టాక్టర్, కమర్షియల్ వెహికల్స్ (సీవీ).. ఇలా ప్రతి వాహన వర్గం సానుకూల ధోరణి కనబరిచింది. వినియోగదారుల విశ్వాసం, స్థిరమైన మార్కెట్ పునరుద్ధరణకు ఇది నిదర్శనంగా నిలిచింది. గత నెలలో ప్యాసింజర్ వాహనాల రిటైల్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 16 శాతం పెరిగి 4,65,920 యూనిట్లకు చేరుకున్నాయి. వీటి డిమాండ్ బాగా పెరిగిందని చాలా మంది డీలర్లు చెబుతున్నారు. ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు గత నెలలో 15.2 లక్షల యూనిట్ల వద్ద కొనసాగాయి. గత సంవత్సరం ఇదే నెలలో 14.6 లక్షల యూనిట్లతో పోల్చితే నాలుగు శాతం పెరుగుదల నమోదైంది. గ్రామీల ప్రాంతాల కన్నా పట్టణాల్లో వాహనాల కొనుగోళ్లలో స్వల్ప పెరుగుదల కనిపించింది. గతేడాదితో పోల్చితే నాలుగు నుంచి ఐదు శాతం ఎక్కువగా నమోదైంది.వాహనాల అమ్మకాలు పెరుగుదల వెనుక ఉన్న కారణాలను కూడా ఎఫ్ఏడీఏ ప్రతినిధులు వెల్లడించారు. కొత్త మోడల్ వాహనాల విడుదల, వివాహాల సీజన్, మెరుగైన ఫైనాన్సింగ్ వంటివి దీనికి కారణమని తెలిపారు. అయితే పెరుగుతున్న వడ్డీరేట్లు, గ్రామీణ ద్రవ్యత సవాళ్లు, మార్కెట్ అనిశ్చిత గురించి ఆందోళనలు ఇప్పటికీ ఉన్నాయన్నారు. కానీ మార్కెట్ పెరుగుతూ ఉండడంపై సంతోషం వ్యక్తం చేశారు. వాణిజ్య వాహనాల అమ్మకాలు గతేడాదితో పోల్చితే 8 శాతం పెరిగి 99,425 యూనిట్లకు చేరుకున్నాయి. ట్రాక్టర్ విక్రయాలు 5 శాతం పెరిగి 93,381కి చేరాయి. ఇక త్రీ వీలర్ రిటైల్ అమ్మకాలు ఏడు శాతం పెరిగి 1,07,033గా నమోదయ్యాయి. ఏది ఏమైనా నూతన సంవత్సరంలో ఆటోమొబైల్ మార్కెట్ కు మంచి శుభారంభం లభించింది. తాజా సర్వే ప్రకారం.. దాదాపు సగం మంది డీలర్లు (46 శాతం) ఈ ఫిబ్రవరిలో కూడా అమ్మకాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. మరో 43 శాతం మంది మాత్రం స్థిరంగా కొనసాగుతాయని అభిప్రాయపడుతున్నారు. మిగిలిన 11 శాతం మంది ఈ నెలలో విక్రయాలు తగ్గుతాయని భావిస్తున్నారు.

# గృహ రుణాలపై తగ్గనున్న భారం

ఐదేళ్ల తర్వాత ఆర్‌బీఐ గృహ రుణాలు తీసుకునే వారికి శుభవార్త చెప్పింది. శుక్రవారం జరిగిన భేటీలో రెపో రేటును 6.5 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. దీంతో బ్యాంకులు కూడా గృహ, ఇతర రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించనున్నాయి. రెపో రేటు తగ్గింపు ప్రభావం గృహ రుణాల ఈఎంఐలపై ఎలా ఉంటుందంటే? ప్రస్తుతం బ్యాంకులు మంచి పరపతి రేటింగ్ ఉన్న వ్యక్తులకు ఇచ్చే గృహ రుణాలపై కనీసం 9 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఇది 8.75 శాతానికి తగ్గనుంది. మంచి పరపతి రేటింగ్ ఉన్న ఒక వ్యక్తి 20 ఏళ్ల కాలానికి తాను తీసుకున్న రూ.30 లక్షల గృహ రుణంపై ప్రస్తుతం 9 శాతం వడ్డీ రేటు చొప్పున నెలకు రూ.26,992 ఈఎంఐగా చెల్లిస్తున్నారు. బ్యాంకులు ఈ వడ్డీ రేటును 8.75 శాతానికి కుదిస్తే ఈ ఈఎంఐ భారం రూ.26,551కు తగ్గనుంది. అంటే నెలకు చెల్లింపు భారం 1.78 శాతం (రూ.480) తగ్గనుంది. ప్రస్తుతం గృహ రుణాలు తీసుకున్న వారి ముందు రెండు మార్గాలున్నాయి. అందులో ఒకటి తగ్గే వడ్డీ రేటుకు అనుగుణంగా ఈఎంఐల భారం తగ్గించుకోవడం. రెండోది ఈఎంఐ చెల్లింపు మొత్తాన్ని అలాగే ఉంచుకుని రుణ చెల్లింపు కాలపరిమితి తగ్గించుకోవడం. రెండో ఆప్షన్‌తో గృహ రుణం త్వరగా తీరిపోయి ఇల్లు పూర్తిగా సొంతమవుతుంది. ఒక వ్యక్తి ఏడాది క్రితం 20 ఏళ్లల్లో చెల్లించేలా తొమ్మిది శాతం వడ్డీ రేటుతో రూ.50 లక్షల గృహ రుణం తీసుకున్నాడనుకుందాం. ఈ వడ్డీ రేటు ప్రకారం రుణ కాల పరిమితి తీరేసరికి అతడు చెల్లించాల్సిన ఈఎంఐల మొత్తం దాదాపు రూ.58 లక్షలు.



ఇప్పుడు వడ్డీ రేటు అర శాతం తగ్గితే 20 ఏళ్లలో చెల్లించాల్సిన ఈఎంఐల మొత్తం రూ.50 లక్షలకు తగ్గుతుంది. పాత ఈఎంఐనే కొనసాగిస్తే చెల్లింపు కాలపరిమితి 240 నెలల నుంచి 222 నెలలకు తగ్గుతుంది. అదే వడ్డీ రేటు పావు శాతం మాత్రమే తగ్గి, పాత ఈఎంఐ కొనసాగిస్తే చెల్లింపుల కాలపరిమితి 240 నుంచి 230కి తగ్గుతుంది. బ్యాంకులు ఎప్పుడు అమలుపరుస్తాయి: ఆర్‌బీఐ రెపో తగ్గింపు చర్యకు స్పందిస్తూ బ్యాంకులు వడ్డీ రేటు తగ్గించడం అనేది ఆయా బ్యాంకులు అనుసరించే విధానాలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా అయితే బ్యాంకులు కొత్త రెపో రేటుకు దీటుగా తమ రుణ, డిపాజిట్ రేట్లను సవరించేందుకు గరిష్ఠంగా రెండు వారాల వరకు సమయం పడుతుంది. రేట్ల కోత ప్రకటించిన అనంతరం బ్యాంకులు తమ లిక్విడిటీ స్థితి, నిధుల సమీకరణ వ్యయం, మార్కెట్లో పోటీ అన్నింటినీ మదింపు చేసుకుని వడ్డీ రేటు తగ్గింపు నిర్ణయం తీసుకుంటాయి.

# ఎల్ఐసీ లాభం రూ.11,056 కోట్లు

ప్రభుత్వ రంగంలోని భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) డిసెంబరుతో ముగిసిన తృతీయ త్రైమాసికంలో రూ.11,056 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికం (రూ.9,444 కోట్లు)తో పోల్చితే లాభం 17 శాతం వృద్ధి చెందింది. డిసెంబరు త్రైమాసికంలో వ్యయ నిష్పత్తి తగ్గటం ఎంతగానో కలిసి వచ్చిందని ఎల్ఐసీ పేర్కొంది. కాగా త్రైమాసిక సమీక్షా కాలంలో నికర ప్రీమియం ఆదాయం రూ.1,17,017 కోట్ల నుంచి రూ.1,06,891 కోట్లకు తగ్గింది. మరోవైపు మొత్తం ఆదాయం కూడా రూ.2,12,447 కోట్ల నుంచి రూ.2,01,994 కోట్లకు తగ్గింది. ఈ కాలంలో వ్యయా లు రూ.18,194 కోట్ల నుంచి రూ.14,416 కోట్లకు తగ్గాయి. వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తుల్లో మార్పులు చేయటంతో పాటు వ్యూహాత్మకంగా వ్యవహరించటం ఎంతగానో కలిసివచ్చిందని ఎల్ఐసీ ఎండీ, సీఈఓ సిద్ధార్థ మొహంతి తెలిపారు.

# బంగారం లాంటి ఆరోగ్యం కోసం

నేటి ఆధునిక జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది అధిక బరువు, ఉబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. బరువు తగ్గడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, యోగా, జిమ్, వాకింగ్ ఏది వదలకుండా ట్రై చేస్తున్నారు. కానీ, వీటన్నింటికంటే.. ముఖ్యం మంచి జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. చాలామంది తినే ఆహారం పట్ల నిర్లక్ష్యం చేస్తుంటారు.. అందుకే ఎంత ప్రయత్నించినా బరువు తగ్గలేరు. కానీ, అధిక బరువును కరిగించే ఓ అద్భుతమై ఆకు కూర ఉందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అధిక బరువును తగ్గించే అద్భుతమై ఆకు కూర ఎర్ర బచ్చలి.. దీని గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. కానీ, ఎర్ర బచ్చలికూర పోషకాహారానికి అద్భుతమైన మూలం అంటున్నారు పోషకాహార నిపుణులు. ఎర్రబచ్చలి కూర ఆకు నుండి కాండం వరకు అన్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బచ్చలికూర



ఆకులు, కాండం అంతా ఎర్రటి ద్రవాన్ని కలిగి ఉంటుంది. ఆఫ్రికన్ సాంప్రదాయ వైద్యంలో, ఎర్ర బచ్చలికూర గ్యాస్ట్రిక్ సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. పోషకాలు సమృద్ధిగా ఉండే ఎర్ర బచ్చలికూరలో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బరువు తగ్గాలనుకునే వారు ఎర్ర పాలకూరను ఆహారంలో చేర్చుకోవాలి. బచ్చలికూరలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి కాబట్టి దీన్ని తిన్న తర్వాత ఎక్కువసేపు ఆకలి వేయదు. ఎర్ర బచ్చలికూర ఆకలిని అణిచివేసేదిగా పనిచేస్తుంది. ఎరుపు బచ్చలికూర మిమ్మల్ని ఒత్తిడి తగ్గించి గుండె జబ్బుల నుండి దూరంగా ఉంచుతుంది. ఎర్ర బచ్చలికూరలోని ప్రోటీన్ రక్తంలో ఇన్సులిన్ స్థాయిలను తగ్గిస్తుంది. ఎర్ర బచ్చలికూరలోని ప్రొటీన్ ఒక రకమైన హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఆకలి మరియు బరువు పెరగడాన్ని నియంత్రిస్తుంది. జీర్ణక్రియ సరిగా లేకుంటే మనం అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. జీర్ణక్రియ సరిగా లేకుంటే ఎర్ర పాలకూర తినాలి. ఎర్ర బచ్చలికూరలో వివిధ రకాల విటమిన్లు ఉంటాయి. ఎర్ర బచ్చలికూరలోని ప్రొటీన్ రక్తంలో ఇన్సులిన్ స్థాయిలను తగ్గిస్తుంది. ఎర్ర బచ్చలికూరలోని ప్రొటీన్ ఒక రకమైన హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఆకలి మరియు బరువు పెరగడాన్ని నియంత్రిస్తుంది. జీర్ణక్రియ సరిగా లేకుంటే మనం అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. జీర్ణక్రియ సరిగా లేకుంటే ఎర్ర పాలకూర తినాలి. ఎర్ర బచ్చలికూరలో వివిధ రకాల విటమిన్లు ఉంటాయి. ఎర్రబచ్చలి కూరలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి సహాయపడుతుంది. పెద్దప్రేగును శుభ్రపరచడం ద్వారా, ఫైబర్ మీ ప్రేగు కదలికల ప్రక్రియను సులభతరం చేస్తుంది. పేగు ఆరోగ్యం మరియు జీర్ణక్రియ రెండూ మెరుగవుతాయి కాబట్టి, మలబద్ధకం సమస్య తొలగిపోతుంది.